


ప్రజాజ్యోతి
మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్ వనపర్తి
జోగులాంబ నారాయణపేట
బుధవారం 29 అక్టోబర్ 2025 పేజీలు : 10

# ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

### కలెక్టర్ కార్యాలయంలో విజిలెన్స్ అవగాహన వారోత్సవం

ప్రభుత్వ శాఖ ద్వారా చేపట్టే ప్రతి కార్యక్రమాన్ని ప్రజలకు ఎటువంటి లోపం లేకుండా బాధ్యతతో,అవినీతి రహితంగా, పారదర్శకంగా అందించాలని సూచించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం సమావేశ మందిరం లో నిర్వహించిన విజిలెన్స్ అవగాహన వారోత్సవం కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అక్టోబర్ 27 నుండి నవంబర్ 2 వరకు విజిలెన్స్ వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు.

2లో



# మంత్రి మాట చెల్లలేదు??



స్థానిక రాజకీయ ప్రభావం ముందు ఓడిందా??

స్థానిక ఎమ్మెల్యే మరొకరికి ముందే హామీ??

2లో

## విద్యార్థిని ఆత్మహత్యాయత్నం..

# సూసైడ్ నోట్ కలకలం

నాగర్ కర్నూల్ : అక్టోబర్ 28 ప్రజా జ్యోతి



అమ్మ నాన్న క్షమించండి అంటూ సూసైడ్ నోట్ రాసి ఓ విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించిన సంఘటన నాగర్ కర్నూలు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బీసీ బాలికల వసతి గృహం లో చోటుచేసుకుంది.వివరాల్లోకి వెళితే కొల్లాపూర్ నియోజక వర్గం మొలచింతలపల్లి గ్రామానికి చెందిన స్ఫూర్తి (21) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సెకండ్ ఇయర్ చదువుతోంది. మంగళవారం హాస్టల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి ప్రయత్నించింది.తోటి స్నేహితులు చూసి హాస్టల్ సిబ్బందికి సమాచారం ఇవ్వగా హాస్టల్ సిబ్బంది వెంటనే స్పందించి విద్యార్థినిని జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.పూర్తి వివరాలు తెలియాల్సిఉంది.

# కేజీబీవీలో పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్



2లో

జిల్లాలో కేజీబీవీలో 6 అకౌంటెంట్లు, 2 ఏఎన్ఎం, యుఆర్ఎస్ లో 1 అకౌంటెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.గతంలో నిర్వహించిన పరీక్షలో మిగిలిన అభ్యర్థులతో మెరిట్, రోస్టర్ ప్రకారం ఖాళీలు భర్తీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించనున్నట్లు తెలిపారు.

## ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలి
### జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి )** ప్రతి ఉద్యోగి నిజాయితీగా ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు."విజిలెన్స్ - అందరి బాధ్యత" అనేది ఉద్యోగుల గుర్తించాలి అన్నారు. ప్రభుత్వ ఉద్యోగులుగా సర్వీస్ లో చేరినప్పుడు కోడ్ ఆఫ్ కండక్ట్ ప్రకారం పనిచేయాల్సి ఉంటుంది. ప్రతి శాఖ ఉద్యోగి తన శాఖ పరిధిలో చేయాల్సిన సేవలు అందించాలని అన్నారు. ప్రజలకు సేవలు పొందే హక్కు ఉందని, ఆయా శాఖల అధికారులు, ఉద్యోగులు అవినీతి లేకుండా ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా సుపరిపాలన అందించాలని అన్నారు. జిల్లా కేంద్రం నుండి గ్రామం వరకు ప్రతి ప్రభుత్వ ఉద్యోగి మంచి సేవలు అందించాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అధికారులు, కలెక్టరేట్ సిబ్బందితో విధి నిర్వహణలో నిజాయితీతో కూడిన సేవలను అందించడం, పారదర్శకతను పాటించడం, బాధ్యతాయుతంగా వ్యవహరించ డం, ప్రభుత్వ సహాయం కోసం వచ్చే వారి హక్కులను కాపాడుతూ, న్యాయ సూత్రాలకు అనుగుణంగా సేవలను అందించడానికి కట్టుబడి ఉంటామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్, డి. ఆనంద్ కుమార్, ప్రాంతీయ విజిలెన్స్ మరియు ఎన్ఫోర్స్ మెంట్ అధికారి, హైద్రాబాద్ సిటీ 2 యూనిట్, విజిలెన్స్ డి.ఎస్.పి. శ్రీనివాస రావు, ఆర్.డి.ఓ నవీన్, విజిలెన్స్ తహశీల్దార్ రాజశేఖర్, అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## కేజీబీవీలో పోస్టుల భర్తీకి సర్టిఫికెట్ వెరిఫికేషన్
### డిఇఓ రమేష్ కుమార్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** నాగర్ కర్నూల్ జిల్లాలో వివిధ కేజీబీవీల్లో ఖాళీగా ఉన్న అకౌంటెంట్, ఏఎన్ఎం పోస్టులు భర్తీకి మెరిట్ జాబితా నుండి 1:3 నిష్పత్తి నుండి బుధవారం సర్టిఫికెట్ల వెరిఫికేషన్ నిర్వహించనున్నట్లు డిఈఓ రమేష్ కుమార్ మంగళవారం సాయంత్రం ఒక ప్రకటనలో తెలిపారు.జిల్లాలో కేజీబీవీలో 6 అకౌంటెంట్లు, 2 ఏఎన్ఎం, యుఆర్ఎస్ లో 1 అకౌంటెంట్ ఖాళీలను భర్తీ చేయనున్నట్లు ఆయన తెలిపారు.గతంలో నిర్వహించిన పరీక్షలో మిగిలిన అభ్యర్థులతో మెరిట్, రోస్టర్ ప్రకారం ఖాళీలు భర్తీ ప్రక్రియను జిల్లా కలెక్టర్ ఆమోదంతో నియమించనున్నట్లు తెలిపారు.

ఎందుకు అనుగుణంగానే 1:3 పద్ధతిన సర్టిఫికేట్ వెరిఫికేషన్ కోసం బుధవారం అక్టోబర్ 29న ఉదయం 10.30గంటలకు నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో ఒరిజినల్ సర్టిఫికెట్లు, జిరాక్స్ కాపీలతో హాజరు కావాలని డీఈవో రమేష్ కుమార్ సూచించారు. అభ్యర్థుల 1:3 నిష్పత్తి జాబితా వెబ్సైట్, కార్యాలయ నోటీస్ బోర్డుపై ప్రదర్శించినట్లు ఆయన పేర్కొన్నారు.

# తడిసిన ధాన్యం పత్తి అమ్మకానికి తీసుకురావద్దు

## తుఫాన్ పట్ల అప్రమత్తంగా ఉండండి.. మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి



**నారాయణపేట నియోజకవర్గం ప్రతినిధి అక్టోబర్ 28 (ప్రజాశక్తి)** : తడిసిన పత్తి,వరి ధాన్యం అమ్మకానికి తీసుకురావద్దని ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి సూచన మేరకు నారాయణపేట మార్కెట్ కమిటీ చైర్మెన్ ఆర్ సదా శివారెడ్డి ఒక ప్రకటనలో రైతులకు సూచించారు.పత్తి రైతులు భీకార తుఫాన్ మోంథా ఉండడంతో పత్తి అమ్మడానికి తీసుకువచ్చే రైతులు తడిస్తే తేకండి కనీసం దాన్ని మాయిశ్చర్ తేమశాతం 8 నుండి 12 మధ్యలో ఉంటేనే తీసుకురావాలని తెలిపారు. వానలు, చలితో పత్తిలో తేమ శాతం 20 పైగా వస్తుందనిబ్ మాయిశ్చర్ 8శాతం ఉంటేనే మద్దతు ధర రూ.8110 ఇస్తామని సీసీఐ అధికారులు చెబుతున్నారని తెలిపారు. తేమ 12శాతం మించకుండా ఉంటేనే కొంటారని అన్నారు.

రైతులు పత్తి ఏరిన తర్వాత అరపెట్టి తీసుకొని రావాలని తెలిపారు.

వద్ద కొనుగోళ్లలోనూ తేమ శాతం ఎక్కువ వస్తుందని .రైతులు అమ్మ డానికి తెచ్చి ఇబ్బందులు పడొద్దని తెలిపారు.ఎఫ్ సి ఐ నిబంధనల ప్రకారం వడ్లు 17శాతం లోపు తేమ ఉంటేనే ఖరీదు చేస్తారనీ,పత్తిలో తేమ ఎక్కువ ఉన్న అమ్మ డానికి తెచ్చి ఇప్పటికే రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. నారాయణపేట జిల్లాలో కూడా తుఫాన్ ప్రభావం ఐదు రోజులు ఉందని వాతావరణ కేంద్రం హెచ్చరించిందనీ ఏల్లో హలర్ట్ జారి చేసిందనీ తెలిపారు. రైతులు బయ భ్రాంతులు చెందకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలనీ సూచించారు. వర్షాలు తగ్గుముఖం పడ్డాక పత్తిని అర బెట్టి,ధాన్యం తీసుకురావాలని సూచించారు.

# మంత్రి మాట చెల్లలేదు??

## స్థానిక రాజకీయ ప్రభావం ముందు ఓడిందా??

## స్థానిక ఎమ్మెల్యే మరొకరికి ముందే హామీ??

**జడ్చర్ల, అక్టోబర్ 28, ప్రజా జ్యోతి** మిడ్జిల్ మండలంలో ఓ పంచాయతీ కార్యదర్శిగా పనిచేస్తున్న ఉద్యోగి, మంత్రి రిఫరెన్స్ ఆధారంగా రాజాపూర్ మండల పంచాయతీ కార్యాలయానికి డిప్యూటేషన్‌పై వచ్చిన, ఒక్క రోజుకే ఆ ఆదేశాలు మార్చబడటం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశంగా మారింది. స్థానికుల వివరాల ప్రకారం, మిడ్జిల్ మండలంలోని మల్లాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న శ్రీనివాస్‌కు అక్కడ పని చేయడం ఇష్టం లేక, రాజాపూర్ మండలానికి డిప్యూటేషన్ పై వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ మేరకు పశు సంవర్ధక, క్రీడలు, యువజన శాఖ మంత్రి వాకిటి శ్రీహరి రిఫరెన్స్‌తో జిల్లా ఉన్నతాధికారుల ద్వారా ఆర్డర్ కాపీ పొందారు. అనంతరం గత శుక్రవారం రోజున రాజాపూర్ ఎంపీడీవో విజయలక్ష్మికి ఆర్డర్‌లు ఇచ్చి, రాజాపూర్ పంచాయతీ కార్యదర్శి గా విధుల్లో చేరారు. అయితే మరుసటి రోజునే సమస్యలు తలెత్తాయి. జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి సొంత మండలం అయిన రాజాపూర్ కి పంచాయతీ కార్యదర్శి నియామకం జరగడం, అది ఆయనే స్వగ్రామ మండలం కావడం కారణంగా ఈ పరిణామాలు చోటుచ ేసుకున్నాయని కొందరు భావిస్తున్నారు. ఇక శ్రీనివాస్ 2014లో కూడా ఇదే గ్రామ పంచాయతీలో పనిచేసి, అప్పటిలోనే స్థానిక నాయకులతో విభేదాలు నెలకొన్నట్లు తెలుస్తోంది. అదే కారణంగా మళ్లీ అతన్ని ఇక్కడ పనిలోకి తీసుకోరాదని కొందరు ఒత్తిడి తెచ్చినట్లు సమాచారం. దీంతో ఎంపీడీవో విజయలక్ష్మి, శ్రీనివాస్‌కు ఫోన్ చేసి, రేపటి నుండి ఇక్కడ ఉద్యోగానికి హాజరు కావాల్సిన అవసరం లేదని తెలియజేసినట్లు సమాచారం. మంత్రి రిఫరెన్స్‌తో వచ్చిన ఉద్యోగిని తిరస్కరించడం పై స్థానికంగా చర్చలు సాగుతున్నాయి. ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డికి సమాచారం లేకుండా ఇలా నిర్ణయం ఎందుకు తీసుకున్నారన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. ఈ విషయంపై ఆంధ్రప్రభ ప్రతినిధి ఎంపీడీవో విజయలక్ష్మిని సంప్రదించగా, శ్రీనివాస్ విధుల్లో చేరిన విషయం నిజమేనని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తిరిగి పంపిస్తున్నామని తెలిపారు.

# ఇసుక రవాణా ప్రభుత్వ నిబంధనల మేరకే జరగాలి

## అక్రమ రవాణాపై కఠిన చర్యలు

## నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
ఇసుక తవ్వకం, రవాణా పూర్తిగా ప్రభుత్వ నిబంధనల మేరకే అనుగుణంగా జరగాలి, ఎక్కడా అవకతవకలు చోటు చేసుకోరాదు. జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని, సంబంధిత వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయాలని కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు.
నాగర్ కర్నూల్ జిల్లాలో స్థానిక అవసరాల మేరకు ఇసుక వినియోగం పారదర్శకంగా, ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జరగాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ ఛాంబర్లో అదనపు కలెక్టర్ పి. అమరేందర్‌తో కలిసి జిల్లా స్థాయి సాండ్ కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో ఉప్పునుంతల మండలం దాసర్లపల్లి గ్రామంలో ఉన్న రెండు ఇసుక రీచ్‌లకు సంబంధించి అధికారులు సమర్పించిన నివేదికలను కలెక్టర్ సవివరంగా పరిశీలించారు. తాడూరు మండలం పోతిరెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న రీచ్‌లను కొనసాగించాలన్న ప్రతిపాదనలను కూడా ఆయన పరిశీలించారు. ఇసుక రవాణా మరియు నిల్వ విషయంలో ఎలాంటి అవకతవకలు చోటు చేసుకోకుండా అధికారులు సమన్వయంతో పనిచేయాలని



సూచించారు. కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ జిల్లాలో ఎక్కడైనా అక్రమ ఇసుక రవాణా జరిగితే కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. సంబంధిత వాహనాలను సీజ్ చేసి వెంటనే కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఇసుకను చట్టవిరుద్ధంగా తవ్వడం లేదా రవాణా చేయడంలో పాల్గొనే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని పోలీసు మరియు మైనింగ్ శాఖ అధికారులకు సూచించారు. ప్రభుత్వ ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇండ్లు, నిర్మాణ పనులకు ఇసుక కొరత రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఇసుక సరఫరా సమయానికి జరగడానికి ప్రతి మండలంలో అందుబాటులో ఉన్న రీచ్‌లను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచించారు. ఇసుక రవాణా పూర్తిగా ఆన్‌లైన్ విధానం ద్వారానే అనుమతించాలనీ, ఎన్ని టిప్పర్లు ఏ ప్రాంతానికి ఇసుకను తరలిస్తున్నాయో వివరాలు స్పష్టంగా నమోదు కావాలని కలెక్టర్ ఆదేశించారు. ఆన్‌లైన్ వ్యవస్థ ద్వారా అనుమతులు ఇవ్వడం వలన పారదర్శకత పెరుగుతుందని, అక్రమ రవాణా తగ్గుతుందని ఆయన పేర్కొన్నారు. ఇసుక రవాణా వ్యవస్థ నియంత్రణలో ఉండాలని, ప్రజలకు అవసరమైన ఇసుక సులభంగాఅందుబాటులో ఉండేలా అధికారులు చూడాలని సూచించారు. ఎక్కడా అక్రమ రవాణా జరగకుండా పర్యవేక్షణ బలపరచాలని, ప్రతి టిప్పర్ కదలికపై సిస్టమ్ ద్వారా పర్యవేక్షణ ఉండాలని ఆయన తెలిపారు. జిల్లాలో ఇసుక వినియోగం పారదర్శకంగా సాగితే అభివృద్ధి పనులు వేగంగా ముందుకు సాగుతాయని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో జిల్లా మైనింగ్ అధికారి వెంకటరమణ, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి మురళి, జిల్లా భూగర్భ జల శాఖ అధికారిని దివ్య జ్యోతి, టీజీఎండిసి మేనేజర్ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఎస్పీ కార్యాలయాన్ని తనఖీ చేసిన 7వ జోన్ డి ఐ జి చౌహాన్



**నాగర్ కర్నూల్ : 28 అక్టోబర్ ప్రజా జ్యోతి**నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయాన్ని, పోలీస్ స్టేషన్‌ను 7వ, జోన్ డీఐజీ ఎల్.ఎస్. చౌహాన్ మంగళవారం తనిఖీ చేశారు. తనిఖీలో అన్ని రికార్డులు, విభాగాలు పరిశీలించి సక్రమంగా ఉన్నాయని సంతృప్తి వ్యక్తంచేశారు. మంచి పనితీరుతో జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని పోలీస్ అధికారులకు, సిబ్బందికి సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు,డీఎస్పీ శ్రీనివాస్, సీఐ అశోక్ రెడ్డి,డీ.సీ.ఆర్బీ సీ.ఐ ఉపేందర్ రావు, ఎస్బీ సీఐ కనకయ్య,ఆర్.ఐ జగన్,అధికారులు హాజరయ్యారు.

# ఎంపిడిఓలకు సన్మానం

## మద్దూర్ నూతన ఎంపీడీఓ వి.శ్రీధర్ కు స్వాగతం

## బదిలీపై వెళ్తున్న ఎంపీడీఓ రహమతోదీన్ కు వీడ్కోలు



**నారాయణపేట జిల్లా ప్రతినిది ప్రజాజ్యోతి అక్టోబర్28:** నారాయణపేట జిల్లా మద్దూర్ మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నూతనంగా వచ్చిన మద్దూరు మండల పరిషత్ కాలయంలో వీడ్కోలు మరియు స్వాగతం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశము నందు కోస్గి కె.క్రాంతి,మరియు మద్దూర్ వి.శ్రీధర్ ఎంపీడీఓలకు అలాగే మద్దూరు నుండి బదిలీపై వెళ్తున్న రహమతోదీన్ ఎంపీడీఓలకు మండల పరిషత్ అధికారులు మరియు వివిధ గ్రామాల కార్యదర్శులు అలాగే ఎంజిఎన్ఆర్ ఇజిఎస్ శాఖ అధికారులు ప్రత్యేకంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో వి .శ్రీధర్ మాట్లాడుతూ సన్మాన కార్యక్రమం నిర్వహించినందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు సూచిస్తూ,రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ప్రభుత్వ ఉద్యోగులు తమకు ఇచ్చిన విధుల పట్ల శ్రద్ధగా వ్యవహరించాలని తెలిపారు. మద్దూరు మండల కేంద్రంలో గతంలో ఇన్చార్జ్ ఎంపీడీవోగా విధులు నిర్వహించినట్టు గుర్తు చేసుకున్నారు. ఉద్యోగులు సమయపాలన పాటిస్తూ తమ ఉద్యోగానికి న్యాయం చేయాలని, ఉద్యోగం పట్ల నిర్లక్ష్యం చేయవద్దని సూచించారు. నిర్లక్ష్యం వ్యవహరించిన వారిపై చట్టపరంగా క్రమశిక్షణ చర్యలు తీసుకోబడునని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గుండుమల్ ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి, కొత్తపల్లి ఎంపీడీవో కృష్ణారావు, ఎంపీఓ రామన్న, టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపాల్, బిజెపి పార్టీ మండల అధ్యక్షులు భవాని శంకర్, వివిధ గ్రామాల కార్యదర్శులు బాలరాజు, వెంకటేష్, షాజిల్,రాజు,గంగమ్మ, మద్దూరు పట్టణ యువకులు నర్సింలు, శ్రీనివాస్,సాయిలు, విజయ్,ఎంజిఎన్ఆర్ఇజిఎస్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

# కలెక్టర్ బాదావత్ సంతోష్‌కి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్సీ

**నాగర్ కర్నూల్ అక్టోబర్ 28( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)**
మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ని తన చాంబర్లో కలిసి ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి పూలబొకే ఇచ్చి కలెక్టర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.
నాగర్ కర్నూల్ కలెక్టర్ గా బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి జిల్లాలో ఆకస్మిక పర్యటనలు చేపట్టి విద్యా, వైద్యం సేవలు ప్రజలకు మరింత నాణ్యతగా అందేలా కలెక్టర్ బాదావత్ సంతోష్ కృషి ఎనలేనిదని ఎమ్మెల్సీ ఈ సందర్భంగా కొనియాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన వివిధ సంక్షేమ పథకాలను నిరుపేదలకు అందేలా కృషి చేస్తూ, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను వేగవంతం చేసేలా కృషి చేస్తున్నందుకు అభినందించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల కోసం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని నిజమైన అర్హులందరికీ అందించేందుకు మరింతగా





కృషి చేయాలని ఆయన ఈ సందర్భంగా సూచించారు.
అంతకుముందు కలెక్టర్ జన్మదిన సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం ఆధ్వర్యంలో అన్ని శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ కు పూల బోకే మరియు స్వీట్ ను కలెక్టర్ కు అందజేస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.
కలెక్టర్ సతీమణి పల్లవి, కుమారుడు ఋగ్వేద్ సమక్షంలో కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. వివిధ శాఖల జిల్లా అధికారులు, పాత్రికేయులు, కలెక్టరేట్ కార్యాలయ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, తదితరులు కలెక్టర్కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# సబ్సిడీ వేరుశనగ విత్తనాలు రైతులందరికీ ఇవ్వాలి

**గ్రామాలలో రైతు వేదికల ద్వారా విత్తనాలు సరఫరా చేయాలి.**

**ప్రతి గ్రామానికి అధికారులు విత్తనాలు తీసుకువచ్చి రైతులకు సరఫరా చేయాలి.**

**ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా విత్తనాలు రైతులకు సరఫరా.**

**విత్తనాల కొరకు ఆఫీసుల ముందు పడి కాపులు కాస్తున్న రైతులకు దిక్కు ఎవరు.**

**బాలపీర్ రైతు సంఘం మండల కార్యదర్శి.**




**కొల్లాపూర్ అక్టోబర్ 28 ప్రజా జ్యోతి.** మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ లో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులతో నిరసన తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి బి బాల పీర్. రైతులకు సబ్సిడీతో కూడినట్టి వేరుశనగ విత్తనాలు ఉచితంగా ప్రభుత్వం ఇస్తున్నారు, కానీ పూర్తిస్థాయిలో రైతులకు ఇవ్వకుండా వ్యవసాయ అధికారులు ప్రభుత్వ అధికారులు తూతూ మంత్రంగా కొంతమందికి ఇచ్చి మిగతా రైతులకు ఇవ్వకపోవడం సరికాదన్నారు. ప్రతి వ్యవసాయ అధికారి గ్రామాలలోకి వచ్చి రైతు వేదికల ద్వారా ప్రతి గ్రామానికి విత్తనాలను అధికారులు రైతులకు సరఫరా చేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతులకు వేరుశనగ పల్లీలు ఇస్తామని ప్రచారాలు ఆర్భాటాలు చేశారు కానీ రైతులు మార్కెట్ కొస్తే వాళ్లు తాళాలు వేసుకొని అధికారులు వెళ్లిపోతున్నారు. మరి కొంతమంది అధికార పార్టీ నాయకులకు మాత్రమే సబ్సిడీ విత్తనాలు ఇస్తున్నారు. కానీ మిగతా రైతులు అక్కడే పడిగాపులు కాస్తున్న రైతులు. ఆ రైతులను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవట్లేదు అని రాష్ట్ర ప్రభుత్వ పై ధ్వజమెత్తారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులందరికీ సరఫరా అయ్యే విధంగా చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఇట్టి విషయం పైన స్థానిక మంత్రివర్యులు మరియు జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని రైతులకు సబ్సిడీ విత్తనాలు అందే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మళ్లీ రైతుల విత్తనాల పైన అవకతవకలు జరిగితే రైతులను సమీకరించి రైతు సంఘం ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో. నాగమల్లయ్య, చిట్టెమ్మ, హైమావతి, పర్వతమ్మ, బాలస్వామి, నరసింహ, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మక్కలు పత్తిని ఆరబెట్టి తెస్తేనే బోనస్ మద్దతు ధర జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్ నగర్ అక్టోబర్ 28 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన మొక్కజోన్న (మక్కలు) కోనుగోలు కేంద్రం ను జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి మంగళవారం సందర్శించారు. మక్కలు ఎండ బెట్టుకొని శుభ్రముగా తీసుకువస్తే ప్రభుత్వ మద్దతు ధర లభించునని రైతులకు కలెక్టర్ సూచన చేశారు. అనంతరం అప్పాయిపల్లి గ్రామంలో మెసర్స్ బాలజి ఇండస్ట్రీస్ కాటన్ జిన్నింగ్ మిల్లును ఆమె సందర్శించారు. పత్తి రైతులతో కలెక్టర్ మట్లాడుతూ తమ పత్తిని కపాస్ కిసాన్ అప్లో స్లాట్ బుక్కింగ్ చేసుకొని వస్తే సి.సి.ఐ.పత్తి కొనుగోలు చేస్తుందని తెలిపారు పత్తిని అరబెట్టుకొని తీసుకోనివస్తే, తేమ శాతం 8 నుండి 12 శాతం వున్నట్లైతే మద్దతు ధరలు లభించునని రైతులకు ఆమె తెలిపారు. రైతులు తెచ్చినట్టువంటి పత్తిని తేమ శాతం పరిశీలించెటప్పుడు ఒకటికి నాలుగు సార్లు పరిశీలించి రైతులకు ఏలాంటి ఇబ్బంది కలగకుండా పారదర్శకంగా సి.సి.ఐ. కొనుగోళ్ళు జరగాలని సూచించినారు. మొంథా తుఫాన్ కారణంగా రేపు, ఎల్లుండి వర్షం పడే అవకాశం వున్నందున రైతులు కొనుగోలు కేంద్రానికి వచ్చెటప్పుడు తమ సరుకులను అరబెట్టుకొని తీసుకురావలెనని లేనిచో మద్దతు ధర లభించదని సూచించారు.

## నల్లకుంట శివాలయం పునర్నిర్మాణానికి విరాళాలు



**గద్వాల అక్టోబర్ 28(ప్రజా జ్యోతి ప్రతినిధి):** జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రమునందు గద్వాల పట్టణంలో నల్లకుంట శివాలయం గుడి పునర్మాణము రాతికట్టడంతో కొనసాగుతున్నది. ఈ యొక్క నిర్మాణము కప్పు లెవెల్ కు వచ్చినది. ఇట్టి నిర్మాణంలో భాగంగా కరెంటు వైరింగ్,లైటింగ్ సంబంధించిన వర్కు మెటీరియల్ లైటింగ్సు వైరింగ్ పైపులు మిగతా సంబంధించిన సామాగ్రి మొత్తము దుర్గా ఎలక్ట్రికల్స్ మధు దంపతులు విరాళంగా ఇస్తామని తెలియజేసినారు. వారికి సత్కరించి నల్లకుంట శివాలయ కమిటీ తరపున ఆ దంపతులకు ధన్యవాదాలు తెలియజేశారు. గతంలో కూడా ఈ యొక్క నిర్మాణం కొరకు రూ. 2 లక్షలు విరాళంగా ఇచ్చారు. కార్తీక మాసం సందర్భంగా దంపతులు శివుని దర్శనార్థం ఈ యొక్క నిర్మాణమును సందర్శించి ఈ యొక్క నిర్మాణానికి కావలసిన ఎలక్ట్రికల్ సంబంధించిన అన్ని మేము మా షాపు నుంచి సమకూరుస్తామని మనస్ఫూర్తిగా సహృదయంతో ఈ యొక్క దంపతులు తెలియజేశారు. అందుకు ఆలయ కమిటీ తరపున శాలువతో సత్కరించి ఆ శివుని కృప ఈ కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని ఆ భగవంతుని కోరుచూ ఈ కుటుంబానికి, దంపతులకు శివాలయ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షులు గుమ్మడం గోపాలు,వెంకట్రాములు టీచర్, బాలాజీ, శాసనూరు నాగరాజు, రాజు వాల్మీకి మరియు తదితరులు పాల్గొన్నారు.

## హలో విద్యార్థి చలో కలెక్టరేట్ ముట్టడి 29న

### పెండింగ్‌లో ఉన్న ఫీజురీయింబర్స్మెంట్ విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్




**కొల్లాపూర్ అక్టోబర్ 28 ప్రజాజ్యోతి.** విద్యాశాఖకు మంత్రి లేకపోవడం వల్ల అనేక సమస్యలు విద్యారంగంలో నెలకొన్నాయి. కొల్లాపూర్ మేనేజ్మెంట్ ఎస్టీ హాస్టల్ ఇంటర్ విద్యార్థులతో సమావేశమై , సందర్భంగా మాట్లాడుతున్న. బిఆర్ఎస్వి జిల్లా నాయకుడు డి శేఖర్ విద్యార్థులకు ఫీజురీయింబర్స్మెంట్ కాకపోవడం వల్ల పై చదువులకు వెళ్ళడానికి విద్యార్థులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రాక్ట్ పనులు చేసివి కాంగ్రెస్ ప్రభుత్వం తమ మంత్రులకు బిల్లులు క్లియర్ చెసింది, కానీ విద్యాసంస్థ యాజమాన్యంలకు మాత్రం ఫీజురీయింబర్స్మెంట్ బిల్లులు క్లియర్ చేయలేకపోయారు అని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయిలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసె వరకు బిఆర్ఎస్వీ తరుపున మా పోరాటం ఆగదు. కార్యక్రమంలో. బిఆర్ఎస్ విద్యార్థి సంఘం నాయకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.